క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత

కడ్తాల్: మండల పరిధిలోని బోయిన్‌గుట్టతండాకు చెందిన చినావత్ శంకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ మంగళవారం పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరయ్య, సోమ్లా, గోపాల్, అంజి, బాలాజీ, హన్యా, శ్రీను, ఠాకూర్, రమేష్ తదితరులు ఉన్నారు.

రూ.5వేలు అందజేత..

కడ్తాల్: మండల కేంద్రానికి చెందిన జంగయ్య అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి మంగళవారం ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఆయనవెంట నాగరాజు ఉన్నారు.

మేమున్నామని..



యాదగిరి కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న స్నేహితులు

ఇబ్రహీంపట్నం రూరల్: ఆపదలో ఉన్న తోటి స్నేహితుడికి వారంతా మేమున్నామని అండగా నిలిచారు. వివరాలు.. యాచారం మండలం గడ్డమల్లయ్యగూడకి చెందిన యాదగిరి ఇటీవల గున్‌గల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. విషయం తెలుసుకున్న యాదగిరి తోటి స్నేహితులు, గ్రామస్తులు అతడి కుటుంబానికి అండగా నిలిచారు. రూ.2,46,700 పోగుచేసి అతడి కుటుంబానికి అందజేశారు. భవిష్యత్‌లో యాదగిరి కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్

ఎంపీటీసీల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్: ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీటీసీల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన కేశని జంగయ్య అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బాధితుడికి మెరుగైన వైద్యం అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.2.10 లక్షల ఎల్‌ఓసీ చెక్కు మంజూరు చేయించారు. ఆ చెక్కును శ్రీనివాస్‌రెడ్డి బాధితుడికి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్, అశోక్ ఉన్నారు.

ఉత్సవాలు ప్రారంభం



హోమం నిర్వహిస్తున్న పూజారులు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం సమీపంలోని శ్రీ లక్ష్మీనృసింహస్వామి కల్యాణోత్సవం సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. బుధవారం నిత్యపూజ కైంకర్యం శ్రీలక్ష్మీనృసింహ మహాయాగం, అభిషేకం, రాత్రి ఏడున్నరకు స్వామివారి కల్యాణం నిర్వహించనున్నారు. గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు, ఉరేగింపుతో ఉత్సవాలు ముగియనున్నాయి.

ఆదమరిస్తే ప్రమాదం తప్పదు



హరిహరపురం కాలనీలో రోడ్డు మధ్య పేరుకుపోయిన ఇసుక మేటలు

ఎల్‌బీనగర్: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద నీరు వల్ల రోడ్లపై ఇసుక మేటలు ఏర్పడ్డాయి. దీంతో ద్విచక్ర వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. రోడ్లను శుభ్రం చేసే పారిశుద్ధ్య సిబ్బంది ఇసుక మేటలను తొలగించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు ఆందోళన చెందుతున్నారు.బీఎన్‌రెడ్డినగర్, వనస్థలిపురం, హయత్ నగర్ తదితర డివిజన్లలో కాలనీ అంతర్గత రోడ్లపై ఇసుక మేటలు వేసింది. ముఖ్యంగా బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని హరిహరపురం కాలనీ, శ్రీకృష్ణ దేవరాయనగర్, వైదేహినగర్ తదితర కాలనీల్లో రోడ్ల మధ్యలో ఇసుక మేటలు ఉన్నాయి. ద్విచక్ర వాహనదారులు ఏ మాత్రం ఆదమరిచినా ఇసుకపై జారి పడే ప్రమాదం ఉందని, పారిశుద్ధ్య అధికారులు స్పందించి వెంటనే వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



ఆమనగల్లు: రాజీవ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



తుర్కయంజాల్: నివాళి అర్పిస్తున్న నాయకులు

చిరస్మరణీయుడు రాజీవ్ గాంధీ

దేశంలో శాస్త్ర సాంకేతిక విప్లవానికి దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ నాంది పలికారని నాయకులు తెలిపారు. రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం కల్వకుర్తి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో ఆయన విగ్రహాలు, చిత్రపటాల వద్ద పార్టీలకతీతంగా నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు. యువత ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. - సాక్షి, నెట్‌వర్క్



తలకొండపల్లి: లింగరావుపల్లిలో..



కడ్తాల్: నివాళులర్పిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు



తలకొండపల్లి: నివాళి అర్పిస్తున్న నాయకులు

నిరుపేదలకు బియ్యం పంపిణీ



ఆమనగల్లు: బియ్యం పంపిణీ చేస్తున్న బీఆర్‌ఎస్ నేత సతీష్

ఆమనగల్లు: రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని మంగళవారం బీఆర్‌ఎస్ నాయకుడు చీమల సతీష్ ఆమనగల్లు పట్టణంలోని నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణీ చేశారు. అంతకుముందు ఆమనగల్లు బస్టాండ్ వద్ద స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్, బీఆర్‌ఎస్ నాయకులు సయ్యద్ ఖలీల్, శ్రీను నాయక్, సైదులు గౌడ్, వెంకటయ్య, రమేష్, వెంకటేశ్, కిరణ్, సుమన్ నాయక్, ప్రసాద్, శివ, రమేష్, లడ్డు, రాఘవేందర్, వినయ్, జంగయ్య, మహేశ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి..

తలకొండపల్లి: ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి గ్రామాలను పచ్చని తోరణంలా మార్చాలని బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి కోరరాఉ. మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లిలో ఆయన ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలీ శ్రీనివాసురెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ జయమ్మ, వెంకటయ్య, బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణయ్య, రాజు,జంగయ్య, అభి, శివయ్య, బాలయ్య, చంటి, రాధాకృష్ణ, నర్సింహ, లక్ష్మయ్య, అశోక్, సాయిబాబా, గోపాల్, గురువయ్య, మల్లేష్, అనంతరాములు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు



ఇబ్రహీంపట్నం: మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలు, చర్లపటేల్‌గూడ, ఖానాపూర్ గ్రామాలకు బుధవారం విద్యుత్ పంపిణీలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ శ్రీనివాస్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరెంట్ తీగల మరమ్మతుల నేపథ్యంలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఇబ్రహీంపట్నం ఎంబీఆర్‌నగర్ ఫీడర్ పరిధిలోని కేవీ తండా, బృందావన్ కాలనీ, వడ్డెర బస్తీ, ఎంబీఆర్ నగర్, తిరుమల హిల్స్, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, రాజమహేంద్ర కాలేజ్, డీబీఎస్‌ల ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా చర్లపటేల్‌గూడ ఫీడర్ పరిధిలోని చర్లపటేల్‌గూడ, ఖానాపూర్ పరిధిలోని వ్యవసాయ బోరు మోటార్లకు మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు విద్యుత్ పంపిణీ ఉండదని తెలిపారు. వినియోగదారులుసిబ్బందికి సహకరించాలని కోరారు.

తుర్కయంజాల్ మున్సిపాలిటీలో..

తుర్కయంజాల్: తుర్కయంజాల్ సబ్‌స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మల నరికివేత కారణంగా బుధవారం పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ రవివర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి ఒంటిగంట వరకు శోభానగర్ ఫీడర్ పరిధిలోని శోభానగర్, వింటేజ్ హోమ్స్, ఏవీనగర్, కుర్మగూడ, వైఎస్ఆర్ నగర్, సినర్జీ హోమ్స్, ద్వారకా నగర్, తుర్కయంజాల్, బృందావన్ కాలనీ, శ్రీసాయిహోమ్స్, వాసవీ కాలనీ, శివసాయి కాలనీలో సరఫరా నిలిపివేయనున్నారు.

మునగనూర్ ఫీడర్ పరిధిలో..

ఇంజాపూర్ సబ్‌స్టేషన్ మునగనూర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మునగనూర్, బృందావన్ కాలనీ, సాయిరామ్ నగర్, శివసాయి రామ్‌నగర్, బ్యాంక్ కాలనీ, టెలిఫోన్ కాలనీ, ఆదర్శనగర్, వడ్డెర బస్తీ, ఇందిరా పబ్లిక్ స్కూల్, మల్లికార్జున కాలనీ, ద్వారకానగర్, జేఎన్ఎన్‌యూఆర్‌ఎం, వేద విద్యానగర్, జర్నలిస్ట్ కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. అదేవిధంగా తొర్రూర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3గంటల నుంచి 5 గంటల వరకు తొర్రూర్ గ్రామం, ఎల్లమ్మ గుట్ట, మల్‌రెడ్డి రంగారెడ్డి నగర్, జేఎన్‌యూఆర్‌ఎం కాలనీ, సైబర్ సిటీ, రేణుకా రెసిడెన్సీ, సూర్యనగర్, రాఘవేంద్రనగర్, బాలాజీనగర్, గణేష్‌నగర్, అంజనాపురి కాలనీ, స్కూప్స్ ఐస్‌క్రీమ్ కంపెనీ పరిసర ప్రాంతాలతో పాటు ఇందిరమ్మ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3గంటల నుంచి 5గంటల వరకు ఇందిరమ్మ కాలనీ, సాయిప్రియ కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నామని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

చర్యలు తీసుకోవాలని వినతి

కందుకూరు: రైతుల పొలాలకు వెళ్లే రహదారిని కబ్జా చేస్తూ, ఫాంల్యాండ్ వెంచర్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని నేదునూరు రైతులు మంగళవారం ఆర్డీఓ సూరజ్‌కుమార్, తహసీల్దార్ గోపాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేదునూరు రెవెన్యూ సర్వే నంబర్లు 646, 647, 648, 651, 652, 655లో సుమారు 72ఎకరాల భూమిని విద్యుత్ సిబ్బంది కొనుగోలు చేసి, అనుమతులు లేకుండా చుట్టూ ప్రహరీ నిర్మిస్తూ పొలాలకు వెళ్లే రహదారిని సైతం కొంత మేర కబ్జా చేశారన్నారు. ఈ విషయంపై ప్రశ్నిస్తే ఫలితం లేదన్నారు. కబ్జా చేసిన భూమిని స్వాధీనం చేసుకొని బాధ్యులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఉన్ని వెంకటయ్య, మాజీ వార్డు సభ్యుడు ఎగిరిశెట్టి నర్సింహా, ఇ.రాకేష్‌గౌడ్, రైతులు కాసుల శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ కృష్ణనాయక్, భిక్షపతి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.



ఆర్డీఓ సూరజ్ కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

ఫోన్లు అపహరణకు గురైతే ఫిర్యాదు చేయండి: ఏసీపీ

హస్తినాపురం: రద్దీగా ఉన్న ప్రదేశాలను టార్గెట్ చేసుకుని దొంగలు సునాయాసంగా మొబైల్ ఫోన్లను చోరీ చేస్తున్నారని, అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వనస్థలిపురం ఏసీపీ పి.కాశిరెడ్డి అన్నారు. అపహరణకు గురైన సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి, సీఐ వై.అశోక్‌రెడ్డి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి మాట్లాడుతూ, చోరీకి గురైన ఫోన్లను రికవరీ చేయడంలో రాచకొండ పోలీసులు ముందున్నారని, ఎవరి ఫోన్ అయినా అపహరణకు గురైతే బాధితులు వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సీఈఐఆర్ విధానంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న 31 మంది బాధితులకు ఆయన ఫోన్లను తిరిగి అందజేశారు. కార్యక్రమంలో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐలు మాధవరెడ్డి, ఏడుకొండలు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

బడంగ్‌పేట్: తహసీల్దార్ కార్యాలయం బాలాపూర్ నుంచి బడంగ్‌పేటకు తరలించడాన్ని అఖిలపక్షల నాయకులు ఖండించారు. మంగళవారం బాలాపూర్‌లోని పాత తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు బొర్ర రవి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయం తరలింపునకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. బాలాపూర్ పేరుతో మంజూరైన అర్బన్ హెల్త్ సెంటర్, పోలీస్ స్టేషన్ మీర్‌పేట, మల్లాపూర్‌కు తరలిస్తే స్థానిక నాయకులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా నాయకులు పట్టించుకొని తహసీల్దార్ కార్యాలయాన్ని బాలాపూర్‌కు తిరిగి వచ్చేలా చూడాలని కోరారు.

విద్యార్థులకు చేయూతనందిస్తాం

జెడ్పీటీసీ వెంకటేశ్



అనూషను అభినందిస్తున్న జెడ్పీటీసీ వెంకటేశ్

తలకొండపల్లి: ప్రతిభ గల విద్యార్థులకు చేయూత అందిస్తామని ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ అన్నారు. ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేసి ఉన్నత చదువులు చెప్పిస్తామని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా త్రిపురాం మండలం నిలయ్‌గూడకి చెందిన అలకుంట అనూష ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ గ్రూప్‌లో 967 మార్కులు సాధించింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా పై చదువులు చదువుకోలేకపోతున్నది. ఈ క్రమంలో తన తల్లిదండ్రులు ఎంకన్న, శిరీషతో కలిసి మంగళవారం హైదరాబాద్‌లో జెడ్పీటీసీ ఉప్పలను కలిసి ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం చేయాలని కోరారు. స్పందించిన ఉప్పల.. తన ట్రస్టు ద్వారా అనూషను చదివిస్తానని భరోసా పలికారు. ఆమె కోరిక మేరకు బీటెక్‌లో చేర్పించి ట్రస్టు ద్వారా ఫీజులు చెల్లిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత, నాయకులు.. జ్యోతయ్య, శేఖర్ పాల్గొన్నారు.

మైనింగ్ అనుమతులు నిలిపివేయండి

స్టాండింగ్ కమిటీ సమావేశంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్



అధికారులతో మాట్లాడుతున్న దశరథ్‌నాయక్

కడ్తాల్: మండల పరిధిలోని ముద్విన్ గ్రామ సమీపంలోని నల్లగుట్ట వద్ద మైనింగ్ కంపెనీ అనుమతులు నిలిపివేయాలని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ కోరారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన దశరథ్‌నాయక్ మాట్లాడుతూ.. ముద్విన్ సమీపంలో మైనింగ్ కంపెనీ ఏర్పాటు చేయవద్దని గ్రామస్తులు నిరసన తెలుపుతున్నారని, ప్రజాభిప్రాయ సేకరణలో కూడా అప్పటి అదనపు కలెక్టర్‌ను కలిసి మైనింగ్ కంపెనీకి అనుమతులు ఇవ్వొద్దని గ్రామస్తులు కోరడం జరిగిందని సమావేశం దృష్టికి తెచ్చారు. స్పందించిన జిల్లా మైనింగ్ శాఖ ఏడీ మాట్లాడుతూ.. నల్లగుట్ట మైనింగ్‌కు ఇప్పటివరకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. అదే విధంగా ఆమనగల్ నుంచి ముద్విన్, మేడిపల్లి మీదుగా మాల్ వరకు బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలని స్టాండింగ్ కమిటీ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ దృష్టికి తెచ్చినట్లు దశరథ్‌నాయక్ తెలిపారు.

భక్తిభావం కలిగి ఉండాలి

మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్



పూజలు చేస్తున్న శ్రీనివాస్ యాదవ్, భక్తులు

తలకొండపల్లి: ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలని బీఆర్‌ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని వెల్జాల్ శ్రీ వేదాద్రి లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో మంగళవారం ఆలయ పూజారి శ్రీనివాసమూర్తి శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ, పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నర్సింహశర్మ, శ్రీనివాసమూర్తి, వేద పండితులు మురళీ శర్మ, శరత్‌చంద్ర శర్మ, ఎంపీటీసీ అంబాజీ, నరేందర్‌గౌడ్, తిరుపతి రెడ్డి, విజయ్ కుమార్, వెంకట్‌రెడ్డి, అశోక్, రాజేందర్ రెడ్డి, రవి, నర్సింహ, మాధవులు, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత చదువులకు పేదరికం అడ్డు!

ప్రతిభకు కొదవ లేదు

- ఇంటర్‌లో 969 మార్కులతో ఔరా అనిపించిన పల్లవి
- దాతల కోసం ఎదురుచూపు



పల్లవిని సన్మానించిన ఉపాధ్యాయులు (ఫైల్)

హుడాకాంప్లెక్స్: చదువుల సరస్వతి పల్లవికి లక్ష్మీ కటాక్షం కరువైంది. ఉన్నత చదువులకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారాయి. దాతలు ముందుకొచ్చి ఆదరించాలని వేడుకోలు. సరూర్‌నగర్ కామేశ్వర్‌రావు కాలనీకి చెందిన వంట మనిషి మేకల రాములుకు నలుగురు కుమార్తెలు. ఆయన ఆర్థిక పరిస్థితి అంతంతే. చిన్న కుమార్తె పల్లవి సరూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ ఎంపీసీ కోర్సు చదివింది. రెండేళ్ల కాలంలో ఏ రోజు కూడా కాలేజీకి గైర్హాజరు కాలేదు. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో 1000కి 969 మార్కులు సాధించి అందరినీ అబ్బురపరిచి శభాష్ అనిపించుకుంది. కళాశాలలో ఇటీవల ఆమెను ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

దాతలు ఆదుకోవాలి..

ఆమె ప్రతిభకు ఆర్థిక పరిస్థితి అడ్డంకిగా మారింది. ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరేందుకు అనువైన ఆర్థిక పరిస్థితులు లేకపోవడంతో ఆమె భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. దాతలు ఆదరించి అండగా నిలిస్తే బీకాం కంప్యూటర్ చదువుకుంటానని కోరుతోంది.భవిష్యత్‌లో బ్యాంకు ఉద్యోగం సాధించి సేవచేయాలని చెబుతుంది. దాతలు ఎవరైనా సాయం చేయదలచిన వారు సెల్ 8688890377 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు

- మండల ఉద్యానశాఖ అధికారి సౌమ్య
- మక్తమాధారంలో రైతులకు అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న ఉద్యానశాఖ అధికారి సౌమ్య



సదస్సుకు హాజరైన రైతులు

కడ్తాల్: నీటి సౌకర్యం కలిగిన రైతులు ఆయిల్‌పామ్ తోటలు సాగు చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని మండల ఉద్యానశాఖ అధికారి సౌమ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మక్తమాధారంగేట్ వద్ద 'వ్యాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్' ఆధ్వర్యంలో ఉద్యానశాఖ అధికారులు ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సౌమ్య మాట్లాడుతూ.. నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించడం ద్వారా అధికంగా లాభాలు ఆర్జించవచ్చని, ఆయిల్‌పామ్ తోటలకు చీడపీడలు సోకే ఆస్కారం తక్కువని సూచించారు. ఆయిల్‌పామ్ తోటల ద్వారా 4 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల పాటు నిరంతర దిగుబడి, ఆదాయం పొందవచ్చని అన్నారు. ఆయిల్ పామ్ నాటిన నాలుగు సంవత్సరాల తర్వాత ఏటా ఎకరానికి 8 టన్నుల నుంచి 12 టన్నుల వరకు దిగుబడి వస్తుందన్నారు. ఆయిల్‌పామ్ మొక్కలు నాటిన మూడు సంవత్సరాల లోపు అంతర పంటలు కూడా సాగు చేసుకోవచ్చన్నారు. ఆయిల్‌పామ్ తోటలకు కోతుల, అడవిపందుల, పక్షుల, దొంగల బెడద ఉండదని, ప్రకృతి వైపరీత్యాలను కూడా సమర్థవంతంగా తట్టుకుంటాయని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగుచేసే రైతులకు 90 శాతం రాయితీపై మొక్కలు, డ్రిప్ ఏర్పాటుకు 80 నుంచి 100 శాతం వరకు రాయితీ వర్తిస్తుందని తెలిపారు. మొక్కలు ఎదిగే 4 సంవత్సరాల వరకు, ఎకరానికి రూ.4,200 చొప్పున, 4 సంవత్సరాలకు రైతుకు రూ.16,800 అందిస్తారన్నారు. 4వ సంవత్సరం నుంచి పంట దిగుబడి మొదలువుతుందని.. 30 సంవత్సరాల వరకు పంట దిగుబడి ఉంటుందన్నారు. పంట సాగుకు కేవలం నీరు పెట్టి, పైపాటు ఎరువులు వేస్తే సరిపోతుందని తెలిపారు.

ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తాం.

ఆయిల్‌పాం రైతులను ప్రొత్సహిస్తామని 'వ్యాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్' ఏరియా మేనేజర్ ప్రమోద్ కుమార్ అన్నారు. మండలానికి ఒక ఫీల్డ్ అధికారి, ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించి మొక్కలు నాటిన దగ్గర నుంచి నిరంతరం క్షేత్ర పరిశీలన చేసి సలహాలు సూచనలు అందజేస్తామని తెలిపారు. ఆయిల్‌పామ్ పంట మార్కెటింగ్‌కు దిగులు చెందాల్సిన అవసరం లేదని.. నేరుగా రైతుల నుంచి వ్యాల్యూ ఆయిల్ కంపెనీ కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రమణ, అభినవ్, వందన, ఫీల్డ్ అధికారి హిమా కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, సింగిల్‌విండో డైరెక్టర్ డాక్టర్ శ్రీను, విఠలయ్యగౌడ్, యాదయ్య, జనార్ధన్, నర్సింహగౌడ్, రైతులు పాల్గొన్నారు.